# వక్ఫ్ కు వ్యతిరేకంగా తిరగబడ్డ కర్ణాటక హిందువులు






**కరపత్రం బెంగళూరు ప్రతినిధి**

కర్నాటకలోని హవేరి జిల్లా సావనూర్ తాలూకా లోని కడక్కోల్ గ్రామంలో హిందువులు ముస్లింలపై, ముస్లిం నాయకుల ఇళ్లపై దాడి చేసి ధ్వంసం చేసారు.వక్ఫ్ అరాచకాలతో ఉగ్రరూపం దాల్చిన హిందువులు స్థానిక అంజుమన్ కమిటీ ప్రస్తుత సభ్యులపైన,పాత సభ్యులపైనా,వారి ఇల్లపైనా రాళ్లతో దాడిచేశారు..కడక్కోల్ గ్రామంలోని హనుమాన్ మందిరం,దుర్గవ్వ మందిరంతో పాటు గ్రామ రైతుల భూములు,వారి ఇళ్ళు వక్ఫ్ ఆస్తులని వాటిని రాత్రికి రాత్రే గోడలపై రాసారు.

దీనితో అయోమయానికి,ఆగ్రహానికి గురైన గ్రామ ప్రజలు తిరగబడ్డారు. వారితో స్థానిక ముస్లింలు వాద ప్రతివాదాలకు దిగారు.

రెండు వర్గాల మధ్య గొడవ చెలరేగింది.ఆగ్రహంతో గ్రామ హిందువులు ముస్లింలపైన, వారి ఇండ్లపైన వాహనాల పైన దాడులు చేసి కాల్చి వేసినారు.శతాబ్దాల నుండి తమకు చెందిన భూములు,ఇళ్ళు,దేవాలయాలు 2012 సం.నుండి వక్ఫ్ బోర్డ్ కు చెందుతాయని గోడల మీద ఎలా రాస్తారని హిందూ ప్రజలు తిరగబడ్డారు.ఈ అల్లర్లలో 5 గురు ముస్లింలు గాయపడ్డారని,గాయపడ్డ వారిని హాస్పిటల్ లో చేర్పించామని, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ అన్షు కుమార్ తెలియజేసారు.పోలీసులు వెంటనే స్పందించి గ్రామంలో అదనపు పోలీస్ బలగాలను దించారు.ఇప్పుడు పరిస్థితి అదుపులో ఉందని ఎస్పీ అన్నారు.ఈ గొడవలపై మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఎలాంటి కేసు బుక్ చెయ్యలేదని సుమోటో క్రింద మేము స్పందించామని చెప్పారు.

**ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 32 మందిని అదుపులోకి తీసుకున్నామని తెలియజేసారు.**

ఇదిలా ఉంటే వక్ఫ్ బోర్డ్ మరియు మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, ఈ వక్ఫ్ నోటీసులు వెనక్కు తీసుకుంటామని చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా హిందువుల ఆస్తులను,హిందూ దేవాలయాలను వక్ఫ్ బోర్డు ఆక్రమించుకునే స్వేచ్ఛ ను కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కల్పిస్తున్నదని ఆరోపించారు.బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య మాట్లాడుతూ, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ సీఈవో తో హనుమాన్ మందిరం, దుర్గవ్వ మందిరం వెంటనే వక్ఫ్ కు అప్పగించాలని స్థానిక దేవాలయాల కమిటీలకు ఈ కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని అన్నారు. నోటీసులు వెనక్కి తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఏ ఆధారంతో వక్ఫ్ ను హిందువులపైకి ఉసిగొల్పిందని అన్నారు.విజయపుర జిల్లాలోని హొనవాడ లో కూడా రైతులకు,సామాన్యులకు చెందిన 1500 ఎకరాల భూమి వక్ఫ్ కు చెందినట్లుగా నోటీసులు జారీ చేశారని చెప్పారు.ఇంకా షిమోగా జిల్లాలో కూడా వక్ఫ్ పేరిట ఇష్టారాజ్యంగా నోటీసులు జారీ అయ్యాయని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ ను దేశంపైకి వదిలి అధికారం కొరకు ముస్లిం ఓటు బ్యాంక్ కొరకు మత కల్లోలాలు సృష్టించి దేశంలో అల్లకల్లోలానికి కారణమయ్యిందని అన్నారు.హిందువుల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్, ముస్లింలను మచ్చిక చేసుకోవడానికి వక్ఫ్ కు అపరిమిత స్వేచ్ఛను ఇస్తున్నదని తేజస్వీ సూర్య అన్నారు.సెక్యులరిజం పేరుతో కాంగ్రెస్ మత రాజకీయాలు చేస్తున్నదని, 1947 సం.లో దేశాన్ని మతం పేరిట విభజించిన కాంగ్రెస్, మళ్ళీ దేశాన్ని మతం పేరిట విభజించే కుట్రలు చేస్తున్నదని అన్నారు

**.......టీవోఐ సౌజన్యంతో**

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని వ్యాసరచన పోటీల నిర్వహణ




## - అహ్మద్ అలీ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు,

**కరీంనగర్ నవంబర్ 5 కరపత్రం**

ఈనెల 11వ తేదీన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అహ్మద్ అలీ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా చేపట్టినటువంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికలు తీసుకువచ్చిన విప్లవత్మక మార్పులపై 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీన నగరంలోని హుస్సేనిపుర రోడ్ నెంబర్ 3 లోని నేషనల్ ఫంక్షన్ ప్యాలెస్ లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన పారితోషకంతో కూడిన బహుమతి అందజేయబడతాయని, రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.భావితరాల వారికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై, కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు ఇచ్చిన ప్రాధాన్యత, పదవులు, కల్పించిన హక్కులు ఇతర వివరాలపై వివరించే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని అని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ఏ. మోసేన్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు మొహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అమీర్, తనివిర్ హుస్సేన్, మీర్జా వాజీద్ బేగ్, ఎండి సర్వర్ ఖాన్, ఎండి ఆసిఫ్, ఇక్రాన్ సికందర్, ఖాజా ఖలీలుద్దీన్, మహమ్మద్ పాషా, మహమ్మద్ వసీం, ఆసిఫ్ ఖాన్, షేక్ ఉస్మాన్ పాషా, మొహమ్మద్ షానవాజ్, మొహమ్మద్ అసిఫ్ ఖాన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెంపెగిల్స్ బస్టాండ్ పరిస్థితి



**కరపత్రం జనగాం జిల్లా**

జనగాం జిల్లాలోని : చంపెగిల్స్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా మారిపోయింది నిత్యం గర్భిణీ స్త్రీలతో ఆసుపత్రి ఆవరణనకి చిన్నపిల్లలతో రాకపోకలు జరుగుతూ ఉంటాయి అలాంటిది చంటి పిల్లలను వేసుకొని గర్భిణీ స్త్రీలు బస్సుల కోసం ఎదురుచూస్తూ తమ పిల్లలతో కూర్చోవడానికి బస్టాండ్ వైపు చూస్తే బస్టాండ్ పూర్తి నిర్మాణం కాకపోవడంతో ఇటు సగం పనికి నోచుకున్న బస్టాండ్ ఆవరణం మొత్తం గడ్డి పిచ్చి మొక్కలతో పేరుకుపోవడం నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు ఇరువైపులా కూర్చోడానికి కూడా స్థలం లేక ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ పనితీరులపై దుమ్మెత్తి పోస్తున్నారు

# వైభవంగా నాల్గవ రోజు కార్తీక దీపోత్సవం



**వర్గల్ నవంబర్ 05 కరపత్రం**

శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నాచారం గుట్ట, వర్గల్ మండలం, సిద్ధిపేట జిల్లా నందు తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు కార్తీక మాసము పురస్కరించుకొని ప్రతినిత్యం దేవాలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నాలుగవ రోజు అత్యంత వైభవంగా మహిళా భక్తులు భగవంతుని స్మరణ చేస్తూ కార్తీకదీపం వెలిగించడం జరిగినది. దీపోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ సిబ్బంది పాండు నరేందర్ గౌడ్,అర్చకులు రమేష్ శర్మ, నాగరాజ్ శర్మ, గోపాలకృష్ణశర్మ, లక్ష్మి నరసింహ శర్మ, విద్యాసాగర్ శర్మ, మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## :-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



**భువనగిరి కరపత్రం**

ఈ నెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు.

మంగళవారం మిని మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

పోలీస్,రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఎసిపి సైదులు,డిఆర్డిఏ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేలో భాగస్వాములు కావాలి

## - కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

**-తిమ్మాపూర్ నవంబర్ 5 కరపత్రం**



రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన ను చేపడుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. 6వ తేదీ నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ సర్వే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలపై నిర్వహించనున్న సమగ్ర సర్వే వల్ల ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరికీ అన్యాయం జరుగదని, సమన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. సర్వే అధికారుల ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని, సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన కోరారు. సమాచార సేకరణ నిమిత్తం ఇల్లిళ్లు తిరిగేందుకు వచ్చే సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం సర్దార్ ఖాన్

**గజ్వేల్ నవంబర్ 05, కరపత్రం**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమం మంగళవారం 4 వ సంవత్సరం 29వ రోజుకు చేరుకుంది కార్తిక మాసం సందర్భంగా ఈరోజు నుండి 20వ తేదీ వరకు నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నంగునూరి సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతుల సౌజన్యంతో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు, అల్పాహారంతో పాటు ఈరోజు మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన ఎర్రబాగు రఘుపతి శ్యామల పెద్ద కుమారుడు సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా సాయి కుమార్ జ్ఞాపకార్థం అన్నదానం, అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సమాజసేవలో ముందు వరుసలో ఉంటున్న లయన్స్ క్లబ్ పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు, అలాగే చిన్న వయసులోనే సాయి కుమార్ మరణించడం బాధాకరమని వారి జ్ఞాపకార్థం తన పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు ప్రభుత్వ దవాఖాన లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, నయిం షరీఫ్, రాజు ,నరేందర్ రెడ్డి, వంశీ, గ్యార నవీన్,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు

